

## ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి..

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

➤ వివరాలు 02లో..

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం 15, ఆగస్ట్ 2024 పేజీలు: 04







# ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి..

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని అంకిత భావంతో చదవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం చిట్యాల దగ్గర ఉన్న పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న జేఎన్టీయూ హెచ్ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను, మర్రికుంట లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదులు లైబ్రరీ ఇతర సౌకర్యాలు పరిశీలించారు. వసతిగృహం టెండర్ ఆగిపోవడానికి గల కారణాలను కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులకు గణితం బోధించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందించాలని సూచించారు. మెనూ ప్రకారం గుడ్లు మాంసం పండ్లు పెడుతు న్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, సుబ్బలక్ష్మి రోహిత సుబ్బారెడ్డి పాల్గొన్నారు.







# ప్రతి ఒక్కరు స్వతంత్ర దినోత్సవంలో భాగస్వాములవ్వాలి

- 119వ డివిజన్‌లో భారీ తిరంగా ర్యాలీ
- వివిధ పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 14:**

78వ స్వతంత్ర దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని, భారతదేశ ఔన్నత్యాన్ని చాటాలని, కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో 400 మీటర్ల భారీ తీరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. కార్పొరేటర్ ముద్దు నరసింహ యాదవ్. ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ ఆర్గనైజర్స్ మల్లేష్ యాదవ్, మాక్తల ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షులు జలంధర్ గౌడ్, గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, సయ్యద్ ఇజాజ్ బాయ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి హరినాథ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, అంబేద్కర్ రిటైల్ మార్కెట్ అధ్యక్షులు మక్కల సత్యనారాయణ, వాసు, రాజు గౌడ్, పిట్ల రాజు ముదిరాజు, చారి, బాలరాజు, మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ నరసింహ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా ఆఫీసులో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే శ్రీరామ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేస్తున్నారని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని, చట్టం ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అనుసరించి కార్మిక లోకానికి అన్యాయం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా కార్మి కులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలు గు కోడులుగా విభజించి నిర్వీర్యం చేశారన్నారు. పారిశ్రా మికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా రోజుకు 8 గంటలు ఉన్న పని దినాన్ని 12 గంటలకు పెంచారని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పని దినం అమలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల అభివృద్ధి సంక్షేమం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా మోడీ మెడలు వంచాలన్నారు. ఏఐటీయూసీ లో చెరి కార్మికులు హక్కులు సాధించుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు భరత్, జిల్లా అధ్యక్షులుకే శ్రీరామ్, కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి గోపాల కృష్ణ, రమేష్, రవీందర్, శ్యాం సుందర్, రఘు, కృష్ణవేణి, లక్ష్మమ్మ, ఆంజనేయులు, కృష్ణ, వరుణ్, ఎత్తంమహేష్ తదితరులు పాల్గొన్నారు.




# పుస్తక సేకరణ ఉత్తమ అభిరుచి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విలువైన పుస్తకాలను సేకరించి వాటిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం ఉత్తమ అభిరుచి అని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజులు అన్నారు.పాఠశాలలకు పుస్తకాల వితరణ నిమిత్తమై బుధవారం సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ తాము సేకరించిన పుస్తకాలను డిఇఓకు అందజేశారు.ఈ సందర్భంగా డిఇఓ గోవిందరాజు మాట్లాడుతూ నిరుపయోగంగా ఇళ్లలో ఉంచుకున్న పుస్తకాలను సేకరించి వాటిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని,ఆ కోవలోనే పాఠశాలల విద్యార్థుల కోసం పుస్తకాలను గ్రంథాలయాలకు ఇవ్వడం మంచి పరిణామమని కొనియాడారు .పుస్తక సేకరణ స్ఫూర్తిదాయకమైన అంశంగా పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎ ఎం ఓ మహానంది,ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ జయశంకర్,సురేందర్ రెడ్డి బైరోజు చంద్ర శేఖర్ కవిరాజు గౌడ్,రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర

**పెద్దవంగర పోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 14**

దేవాలయాలు, మహనీయుల ప్రతిమలు భవిష్యత్ సమాజ హితం కోసం దోహదపడతాయని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివలింగ ప్రతిష్టాపన, శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు, విద్యాలయాలు సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. చరిత్రకారుల ప్రతిమలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు తరాలకు సన్మార్గాన్ని నిర్దేశించే దేవాలయాలు, మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేసిన వారందరూ అభినందనీయులు అని ఆయన కొనియాడారు. సగర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు నీలం సాంబయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, మహబూబాబాద్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు దుంపల సమ్మయ్య సగర, కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు బైన మేనక సగర, సగర సంఘం సీనియర్ నాయకులు సోమ రాజయ్య సగర, రాష్ట్ర నాయకులు సోమ హరిప్రసాద్ సగర, రుద్రయ్య సగర, మాజీ జిల్లా అధ్యక్షులు వేముల రఘు సగర, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గుజారి రాజు సగర, జఫర్గడ్ మాజీ ఎంపీపీ గుజారి స్వరూప సగర, మాజీ సర్పంచ్ దుంపల జమున సగర, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ సగర తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలి



### ప్రతి ఒక్కరూ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతి ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలి

### మల్కాజ్ గిరీ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 14:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు రాజేందర్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని మూడో వార్డు కేజీఆర్ గార్డెన్ ముందు, కంటోన్మెంట్ అధ్యక్షుడు బ్రిగేడియర్, ప్రశాంత్ వాజ్పేయి, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బోర్డు అధికారులతో కలిసి ఈటెల రాజేందర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజక ˇవర్గాన్ని హరిత వనంగా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని, చెట్లు మానవ మనుగ డకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిం చాలని ప్రజలను కోరారు. నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు హర్ ఘర్ తిరంగాలో పాల్గొని జాతి ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు దేవేందర్, మహేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరేపల్లి పరుశురామ్, భానుక మల్లికార్జున్, బి.ఎన్ శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్యానం- ఏకాగ్రతతో అద్భుత ఫలితాలు సాధ్యం



### బోధన్.పిరమిడ్ మాస్టర్ సాయిలు ...

**నేటి ఫోకస్ న్యూస్ (సదా శివ పేట ) ఆగస్టు : 14**

ధ్యానం ఏకాగ్రతతో అద్భుత ఫలితాలు సాధించవచ్చునని బోధన్ పిరమిడ్ మాస్టర్ సాయిలు అన్నారు. బుధవారం నాడు స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల మరియు రవీంద్ర మాడల్ హై స్కూల్హాలులో పిరమిడ్ మాస్టర్ బోధన్ సాయిలుహా ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాస్టర్ సాయిలుహామాట్లాడుతూ విద్యార్థులు శ్వాసపై ధ్యాసతో ప్రతిరోజు గంటసేపు ధ్యానం చేసినచో ఏకాగ్రత జ్ఞాపకశక్తి మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యవంతులవుతామని తద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను అవలీలగా సాధించవచ్చు అని తెలియజేశారు . ప్రస్తుత తరుణంలో యువకులను పట్టిపీడిస్తున్న సెల్ ఫోన్ భూతానికి బానిసలై అనారోగ్య పాలవుతున్నారన్నారు.హా సెల్ఫోన్. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల కు బానిసలు కావద్దన్నారు.అలాగే విద్యార్థులందరూ సత్ప్రవర్తనతో క్రమశిక్షణతో కూడిన చదువును కొనసాగిస్తూ కన్న తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాలని అందరూ బాగుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు డైరెక్టర్లు మధుకర్ రెడ్డి రవీంద్ర మోడల్ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్. రాజు సదాశివపేట పట్టణ పిరమిడ్ మాస్టర్హాబాయిని కృష్ణ రాజు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు




# దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్న ఈటెల

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మనీష్ కుమార్ ( జహీరాబాద్ టౌన్).జహీరాబాద్**



మల్కాజిగిరి లోక సభ సభ్యులు,శ్రీ ఈటెల రాజేందర్ ఈ రోజు జహీరాబాద్ మున్సిపాలిటీ లో గల రజొల్ లోని శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలిని అన్నారు. ఆలయ కమిటీ వారు ఏం.పికి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ,గ్రామ పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 14:**

అచ్చంపేట మున్సిపల్ పట్టణ పరిధిలోని సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించడం జరిగింది. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మహబూబ్నగర్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ పనులను శరవేగంగా చేపడుతున్నారు. అట్టి పనుల నాణ్యత విషయంలో ఏ విధంగా ఉందని స్వయంగా ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించడం జరుగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# బడుగుల కోసం కృషిచేసిన గొప్ప నేత జిపిఎం స్వామి

### దామోదర సంజీవయ్య పేరిట సంజీవయ్య నగర్ ఏర్పాటుకు కృషిచేసిన స్వామి

### బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ నేత జంపన ప్రతాప్



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 14:

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నేత జిపిఎం స్వామి అని కాంగ్రెస్ నేత మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. ఆయన 41వ వర్ధంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్ పల్లి చిన్న తోకట సంజీవయ్య నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో దామోదర సంజీవయ్య పేరిట సంజీవయ్య నగర్ ఏర్పడిందని. అప్పట్లో సంజీవయ్య నగర్ బస్తి ఏర్పడడానికి జిపిఎం స్వామి ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన కృషి కారణంగానే సంజీవయ్య నగర్ పేద ప్రజలు నివాసము ఉండగలిగారని అన్నారు. ఇన్ని ఏళ్ల చరిత్ర కలిగిన సంజీవయ్య నగర్ నివసించే పేద ప్రజలు రోడ్డు విస్తరణలో భాగంగా తమ నివాసాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జంపన్న ప్రతాప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్, డిపిఎం అశోక్, మానవరావు ,హరికృష్ణ ,తీరత్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, బిఎల్ వెంకటేష్, ఎన్. కుమార్, ధనరాజ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దేవాలయం శంకుస్థాపన శివలింగం ప్రతిస్థాపన

### సాంస్కృతిక పత్రిక బోనాలు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 14

ఉప్పరగూడెం గ్రామంలోని నూతన దేవాలయం శంకుస్థాపన శివలింగం ప్రతిస్థాపన గజస్తంభం కార్యక్రమం వైభావంగా గ్రామస్తులు నిర్వహించరు.. ముత్యాలమ్మతల్లి దేవాలయాల్లో బోనాల మహోత్సవాలు బుధవారం నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో బోనాల మహోత్సవం జరిగింది. చుట్టు పక్కల కాలనీలు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో బోనాలు తీసుకువచ్చారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి చల్లగా చూడాలని పూజించారు. దీంతో ఆయా దేవాలయాల ప్రాంగణాలు భక్తుల తో సందడిగా మారాయి. అంతకుముందే అర్చకస్వాములు అమ్మవారికి ప్రత్యేకంగా



అలంకరించి శాస్త్రోక్తంగా అభిషేకాలు, పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు,కూడా అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఉప్పరగూడెం గ్రామంలో ముత్యాలమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించి రైతులు తమ ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లను అమ్మవారి గుడి చుట్టూ తిప్పి ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని బాగుండాలని



మొక్కుకున్నారు. వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేముల వెంకన్న బిక్షం సాంబయ్య శ్రీను ప్రవీణ్ సమ్మయ్య శేషి రెడ్డి రఘు సాంబయ్య మేనక లక్ష్మి రజిత సుకన్య ప్రసన్న ఓరిగంటి ఉప్పలయ్య బాలు యాకన్న రామచంద్రు వెంకన్న ప్రశాంత్అశోక్ వీరయ్య లక్ష్మయ్య సౌజన్ ఉప్పలయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు..

# గూడెం విష్ణురెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

నేటి ఫోకస్ న్యూస్ (పటాన్చెర్).

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి తనయుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా అతని కుటుంబ సభ్యులు,మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు,ఆసుపత్రిలోని రోగులకు పండ్ల, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి గారి మిత్రులు రక్తదానం చేశారు, వారు మాట్లాడుతూ గూడెం విష్ణు భౌతికంగా మా మధ్య లేకపోయిన అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన లేని లోటు మిత్రులందరికీ



తీరని లోటు అని గూడెం విష్ణు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేస్తామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు



కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి గారు, ఆర్సిపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ గారు, పటాన్చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ గారు ఆయన కుటుంబ సభ్యులు మిత్రులు భారీగా తరలివచ్చారు.



# నారాయణ పాఠశాలలో ముందస్తుగా వరలక్ష్మీ వ్రతం పూజ

### అమ్మవారిని భక్తశ్రద్ధలతో కొలిస్తే కరుణ కటాక్షాలు కలుగుతాయి

ఫోకస్ న్యూస్, కొంపల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 14:



భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం చేస్తే అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉంటాయని, నారాయణ సీబీఎస్సీ పాఠశాల ఏ.జీ.ఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ భార్గవి లు తెలిపారు. బుధవారం నాడు కొంపల్లి లోని నారాయణ పాఠశాలలో ముందస్తుగా వరలక్ష్మీ వ్రతం పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించామాని తెలిపారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తశ్రద్ధలతో పూజ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ముస్తాబయ్యాలని, అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 14:



నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ 78వ. వేడుకల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం అచ్చంపేట నుండి బి కే లక్ష్మాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణిస్తూ... ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆగస్టు 15వ. తేదీన అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సంబరాలుగా జరుపుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. అదేవిధంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా వైరాలో మూడో విడత సందర్భంగా రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా సీఎం చిత్రపటానికి ప్రతి ఒక్కరు పాలాభిషేకం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బస్సు ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.







# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి



- **జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 14:**

పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. బుధవారం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రి, ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరం అయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉండి హాస్పిటల్ కు వచ్చిన పేషంట్లపై వైద్యులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని అవసరమైన చికిత్సలు అందించాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ దావకాలలోనే చికిత్సలు పొందే విధంగా వైద్యులు చూడాలని తెలిపారు.

---



# యువ వైద్యులు పేదలకు సేవ చేయాలి

**సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఇప్పుడిప్పుడే వైద్య వృత్తిలోకి వస్తున్న యువ వైద్యులు పల్లెల్లోని పేద ప్రజలకు సేవ చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఉక్రెయిన్ దేశంలో వైద్య విద్యను అభ్యసించి వనపర్తి జిల్లాప్రభుత్వ ఆస్పత్రిలో ఇంటర్న్ షిప్ చేస్తున్న యువ వైద్యురాలు డా.రచనను సాహితీ కళా వేదిక సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యం మరింత చేరువకావాలని అందుకు నేటితరం వైద్యులు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చి సేవలందించాలని పిలుపునిచ్చారు.మెరుగైన వైద్యం అందుబాటులో లేక ఎంతో మంది ప్రాణాలు వదులుతున్నారని ఆయన వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కర%శీ% కృషి చేయాలని శంకర్ గౌడ్ కోరారు.ఉక్రెయిన్ రష్యా యుద్ధ సమయంలో రచనకు ఎన్నో ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వైద్య విద్యను పూర్తి చేసిందని కొనియాడారు.డా.రచనను కళా వేదిక ప్రతినిధులు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో ఓంకార్, మోడల చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్ గంధం నాగరాజు, రాజ గౌడ్, బైరోజు చంద్ర శేఖర్,సలీం , అస్రా తదితరులు పాల్గొన్నారు.






# హుష్‌పూర్ ఉమెన్ సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులు ప్రారంభం

- **త్వరలో దక్షిణ భారతదేశంలో 125 స్టోర్లును ప్రారంభిస్తాం**
- **హెరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకృష్ణన్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 14:**

హీరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై ఆధ్వర్యంలో 'హుష్‌పూర్' బ్రాండ్ పేరుతో మొట్ట మొదటి ప్రత్యేక మహిళల సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులను హైదరాబాద్‌లోని మోక్ష బాంక్వెట్స్, టివోలి గార్డెన్స్‌లో, హెరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకృష్ణన్, డైరెక్టర్ వెంకటేశన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ మాట్లాడుతూ... మొట్ట మొదటి ప్రత్యేక మహిళల రహస్య సంరక్షణ ఉత్పత్తులను ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కోసం దక్షిణ భారతదేశంలో ప్రారంభించిన సిరీస్‌లో ఇది రెండోదన్నారు. మొదటి లాంచ్ చెన్నైలో 6 జూలై 2024న జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో 125 ఫ్రాంచైజీ స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు. 2025-26 నాటికి భారతదేశం మొత్తం కవర్ చేయనున్నామని తెలిపారు. వెయ్యి మహిళా పారిశ్రామికవేత్తల ఫ్రాంచైజీ భాగస్వామిగా ప్రపంచ బ్రాండ్‌గా మార్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ అవుట్‌లెట్‌లలో మా ఉత్పత్తుల లభ్యతను సులభతరం చేయడానికి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ లభ్యత కోసం సూపర్ స్టాకిస్ట్ కు వెళ్లామన్నారు. హెరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకృష్ణన్ 25 సంవత్సరాల కార్పొరేట్ అనుభవంతో మహిళల సాధికారత కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే దృక్పథం, నమ్మకం గల వ్యక్తి, పరిశ్రమపై అవగాహనతో భారతదేశ రహస్య వెల్‌నెస్ ఉత్పత్తులను ప్రారంభించేందుకు దానిని విప్లవాత్మకంగా మార్చడానికి తన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్నారు. మరొక వ్యవస్థాపకుడు వెంకటేష్ ప్రసిద్ధ వ్యాపారవేత్త, మహిళా సాధికారత వైపు అడుగులు వేశారు. 25 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది అని తెలిపారు.